# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




ప్రజావాణి దరఖాస్తులపై స్పెషల్ ఫోకస్ | 2

సంపుటి : 01 | సంచిక : 205 | వరంగల్ | మంగళవారం, 05 మే 2026 | పేజీలు : 02




# విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి లయన్స్ కృషి

- **నిస్వార్థ సేవలకు నిలువెత్తు నిదర్శనం లయన్స్**
- **మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** సమాజంలోని అవసరార్థులను ఆదుకోవడంలో నిస్వార్థ సేవలకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న లయన్స్ క్లబ్ లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్న విద్యా వైద్య రంగాల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర శాసన సభ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు కోరారు. మే 2, 3 తేదీలలో జరిగిన లయన్స్ మల్టి పుల్ జిల్లా దశమ వార్షికోత్సవం లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మల్టిపుల్ కౌన్సిల్ (జిల్లా) చైర్మన్ లయన్ టి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో మంత్రి మాట్లాడుతూ తాను చిన్నతనంలో తన తండ్రి దివంగత నాయకుడు శ్రీపాదరావు తో కలిసి లయన్స్ క్లబ్ మీటింగు లలో పాల్గొన్న సంఘటనలను గుర్తుచేశారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి సమాజ సేవ చేస్తున్న లయన్స్ క్లబ్ ల సేవలు అద్భుతం అని కొనియాడుతూ రాష్ట్రంలో లయన్స్ సేవలు వృద్ధి చెందటానికి ప్రభుత్వం తప్పక సహకరిస్తుందని, లయన్స్ సేవా కేంద్ర భవన సముదాయం నిర్మాణానికి కావలసిన భూమి ముఖ్య మంత్రి తో మాట్లాడి ఇప్పిస్తానని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తున్న విద్యా. వైద్య రంగాల అభివృద్ధికి తమ తమ ప్రాంతాలలో లయన్స్ చేయూత నివ్వాలని కోరారు.



# 7న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాక

**రూ. 50 కోట్లతో 7 విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవం**

**పాలకుర్తి వాణి, జనగామ:** ఈ నెల 7న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘనపూర్ (స్టేషన్) పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి * నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పర్యటనపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేలేరు మండలం, పీచర గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని, చిల్పూర్ మండలం, కొండాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, జఫర్గడ్ మండలం, సాగరం గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రాలను ప్రారంభించనున్నారన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




పాలకుర్తి వాణి
epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 05 మే 2026




# మట్టి పరీక్షలు తప్పనిసరి

- **వరి పంట తరువాత పప్పు ధాన్యాలను పండించాలి**
- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, పాలకుర్తి వాణి :** రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రోత్సాహం, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సోమవారం జనగామ మండలంలోని చౌడారం గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు సంక్షేమ వారోత్సవాల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ అనితా, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి రమాకాంత్, చీటకోడూరు సర్పంచ్ యాదగిరి, చౌడారం ఉప సర్పంచ్ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.




# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** ఫ్రీ విల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రంను జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్నులో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా SI పవన్ కుమార్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ఫౌండేషన్ అడ్వైజర్ కొడిశాల బాబు, సర్పంచ్ కుమారస్వామి, ఉప సర్పంచ్ గోనే అశోక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫౌండర్ కొడిశాల వినయ్ , కొడిశాల బాబు, తాటికాయల జానీ, జక్కుల రాజు, అనుముల మహేందర్, పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.








# ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**జనగామ, పాలకుర్తి వాణి :** ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ రంగారావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీడబ్ల్యూఓ కోదండరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కరాటేలో అక్షిత్ మనివర్ధన్‌కు బ్లాక్ బెల్ట్

## నిక్షిత్‌కు బ్రౌన్ బెల్ట్ షోధాన్

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఓరుగంటి అక్షిత్ మనివర్ధన్ కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించగా, నిక్షిత్ మణివర్ధన్ బ్రౌన్ బెల్ట్‌లో షోధాన్ సర్టిఫికేట్ పొందినట్లు కరాటే మాస్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఈ విజయాలు సాధించారు. ఈ సందర్భంగా అక్షిత్ మనివర్ధన్, నిక్షిత్ మణివర్ధన్‌లను విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ గౌరవ అధ్యక్షుడు, సినీ హీరో సుమన్ తల్వార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సీనియర్ మాస్టర్లు శ్రీనివాస్, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, రానున్న రోజుల్లో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు. ఈనెల 6న వరంగల్ లో జరిగే రైతు సభకు పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు తరలిరావాలని ఆయన కోరారు. ప్రజలను కాంగ్రెస్, బీజేపీలు మోసం చేస్తున్నాయని, వాటికి భవిష్యత్ లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా పాలన పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. యువతకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీలు, ప్రతీ కుటుంబంలో 18 ఏళ్లు నిండిన మహిళకు రూ.2500, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఇస్తామని నేటికీ అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, స్టేషన్ ఘనపురం నియోజవర్గ ఇన్ చార్జ్ వై కుమార్ గౌడ్, మండల నాయకులు మునిపట్ల విజయ్, జిల్లా నాయకులు గూడ కిరణ్ కుమార్, దేవర యాకయ్య, లోకుంట్ల సుజన్ కుమార్, బండి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341